# వెర్రి



మూలం: డబ్ల్యు.ఇ.బి. దుబోయ్

అనువాదం: డి.చంద్రశేఖరరెడ్డి

ఒంటి గంట యింది. నాకు బాగా ఆకలిగా ఉంది. ఒక హోటల్లోకి వెళ్లి కూర్చున్నా. మెనూ కార్డు అందుకొని చూస్తున్నా. ఎదుటి సీట్లో కూర్చున్న వ్యక్తి లేచి నిలబడ్డాడు.

'మీరంటే యిష్టం లేని వాళ్ల మీద మీ సహవాసాన్ని బలవంతంగా రుద్దడం మీ అభీష్టమా?'

లేదన్నాన్నేను, 'భోజనం చేయడానికి వచ్చాను.'

'ఇది సాంఘిక సమానత్వం అన్న విషయం నీకు జ్ఞాపకం ఉందా?'

'అటువంటిదేమీ లేదండి, ఆకలి మాత్రం' – నేను భోంచేశాను.

ఆ రోజుకి పని పూర్తయింది. థియేటర్ కెళ్లాను. సీట్లో కూర్చుంటూ ఉండగానే ఒకావిడ కుంచించుకుపోయి కీచుమంది.

'క్షమించండి' అన్నాన్నేను.

'నీవు ఎక్కడ అవసరం లేదో అక్కడ ఉండడమే నీ కిష్టమా?' బిగుసుకుపోయి అడిగింది.

లేదన్నాను.

'అయితే నీకిక్కడ పని లేదు'.

ఆశ్చర్యపోయాను. 'మీరు పొరబడినట్లున్నారు. నాకు సంగీతం కావాలి. సంగీతం కూడా నేను వినాలనే కోరుకుంటున్నదనుకుంటాను.'

'ఓహో! ఇది సాంఘిక సమానత్వం కాబోలు'.

'కాదండి! బీథోవెన్ అయిదో సింఫనీలో రెండు తరంగం ఇది'.

థియేటర్ ముగిసింతర్వాత, ముందే నా సామాను పంపించిన హోటలు కెళ్లాను. గుమస్తా బొబ్బరించాడు.

'ఏం కావాలి నీకు?'

'విశ్రాంతి'

'ఇది తెల్ల హోటల్'

చుట్టూ చూశాను. అటువంటి రంగే అయితే దాన్ని చాలా శుభ్రపరచవలసి ఉంటుంది. అయినా నాకేమీ అభ్యంతరం లేదన్నాను.

మాకు అభ్యంతరం ఉందన్నాడు.

'ఎందుకు?' అని మొదలెట్టాను, మధ్యలోనే అడ్డుపడ్డాడు.

'మేం ఇక్కడ నీగ్రోలను ఉండనివ్వం. మాకు సాంఘిక సమానత్వం అవసరం లేదు.'

'నాకూ అవసరం లేదు, నాకు పడక

మాత్రమే కావాలి' అన్నాను.

ఆలోచిస్తూ రైల్వేస్టేషన్ వైపు నడక సాగించాను. టెక్సాస్ దాకా స్లీపర్ కోచ్ తీసుకుంటాను. ఈ ఊరు అంత బాగా లేదు, అనుకున్నాను.

'నీకు అమ్మడానికి వీల్లేదు' అన్నాడు.

'నా కవసరం లేదు, ఓ రెండు రాత్రులు అద్దెకు మాత్రమే కావాలి' అన్నాన్నేను.

'టెక్సాస్‌లో నీకు స్లీపర్ ఇవ్వడానికి వీల్లేదు. దీన్ని సాంఘిక సమానత్వంగా పరిగణిస్తారిక్కడి వాళ్లు.'

'నేను దీన్ని రాక్షసత్వంగా పరిగణిస్తా, సరే నడిచే వెళ్తా'

నడుస్తూ ఉంటే మరో బాటసారి కలిశాడు, నన్ను చూస్తూనే రోడ్డు కవతలి వైపుకు నడిచాడు. అక్కడంతా బురద. ఎందుకయ్యా అని అడిగాను.

'నీగ్రోలు మురిగ్గా ఉంటారు'

'మేం? ఏం ఎందుకని?' ఆశ్చర్యంగా అడిగాను.

'ఓటు వెయ్యడానికి కావలసిన జ్ఞానం నీగ్రోలకు లేదు'.

'కానీ నేను నీ అంత అజ్ఞానిని కాదే'

'కాని, నువ్వు నీగ్రోవి'.

'అవున్నిజమే. అయితే ఏమిటి?'

'ఆ అందుకే!' గెలిచినట్లుగా ముఖం పెట్టి 'పైగా నా చెల్లెలు నీగ్రోను పెళ్లాడడం నా కిష్టం లేదు' అన్నాడు.

వాళ్ల చెల్లెల్ని నేను చూళ్లేదు. అందుకే మెల్లగా గొణిగాను.

'ఈ మాట ఆమెనే చెప్పనియ్'

'ఓర్నాయనో. ఆమె ఔనన్నా నువ్వామెని పెళ్లి చేసుకోవడానికి వీల్లేదు'

'కాని – నాకామెని పెళ్లాడాలని లేదే' సంభాషణ వ్యక్తిగతంగా పరిణమించడానికి కొంత ఆందోళనపడుతూ అన్నాను.




'మట్టి కూడాను, పైగా ఇంకా నేను నీ అంత మురికి కాలేదే' అన్నాన్నేను.

'నువ్వు నీగ్రోవి, అవునా?'

'మా తాత గార్నలా పిలిచేవాళ్లు'.

'ఆ చూశావా?' విజయం సాధించినట్లు పీలయ్యాడు.

'నువ్వుండేది దక్షిణాదినేనా?' ప్రసన్నంగానే అడిగాను.

'అవును, అక్కడేనా, ఆకలితో మాడుతున్నా'

'నువ్వూ, నీగ్రోలూ కలిసి ఆకలికి వ్యతిరేకంగా ఓటు వేస్తే బాగుంటుందనుకుంటా'

'వాళ్లని మేం ఓటు వెయ్యనియ్యం'

'ఎందుకని?' చాలా కోపంగా అరిచాడు.

'ఎందుకంటే నా కింతకు ముందే పెళ్లయింది, నా భార్య అంటే నా కిష్టం కూడా.'

'ఆమె నీగ్రోయేనా?' అనుమానంగా అడిగాడు.

వాళ్ల నాయనమ్మనలాగే పిలిచేవాళ్లు.

'సరే. చూశావా' అని తన విచిత్ర మూర్ఖ ధోరణిలోనే కేక పెట్టాడు.

నిస్సహాయంగా వదిలేశాను.

'సరే కానీ– నువ్వయినా వెర్రివాడివి, నేనైనా వెర్రివాణ్ణి'.

'మనిద్దరమూ' అన్నాడు ఆ బురదలోనే అడుగులు వేస్తూ.


అన్ని రంగాలలో దిన దినాభివృద్ధి చెందుచున్న

## విశాఖపట్టణం

పరిసరప్రాంతాలలో

## ఆగ్రోలాండ్ యూనిట్స్

### 1. సీజనల్ క్రాప్ లేండ్ యూనిట్ - SCLU

| | |
|---|---|
| 1/4 ఎకరా రూ.60,000/- | 1/2 ఎకరా రూ.1,12,000/- |

మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషన్ చేసి అభివృద్ధి చేయబడును

**రాబడి**:15% పన్ను లేని వార్షికాదాయం పెట్టుబడి రోజునుంచి

### 2. టైలర్ మేడ్ లాండ్ యూనిట్ - TMLU

| | |
|---|---|
| 1/4 ఎకరా రూ.52,000/- | 1/2 ఎకరా రూ.99,000/- |

కొబ్బరి, మామిడి, జీడి, జామ, సపోటా, చింత, టేకు మొదలగు వాటిలో మీరు కోరిన మొక్కలు వేయబడును. మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషను, అభివృద్ధి చేసి, చెట్లు నాటి 5 సం, ఉచితంగా పెంచబడును.

**రాబడి**: పంట దిగుబడి సమయం నుంచి పన్ను లేని ఆదాయం.

### 3. ఎకాషియా మాంజియం లేండ్ యూనిట్ - AMLU

| భూమి | పెట్టుబడి | చెట్లు | 10 సం. తరువాత ఆశించిన రాబడి |
|---|---|---|---|
| 1/4 Acre | 56,000 | 50 | 10 లక్షలు |
| 1/2 Acre | 1,06,000 | 100 | 20 లక్షలు |

మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషను చేసి చెట్లు నాటి 10 సం. ఉచితంగా పెంచబడును.

**HIGLIGHTS**

- మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషను చేయబడును.
- విశాఖ పరిసరాలలో దిన దిన అభివృద్ధితో రేటు పెరుగుదల.
- 100% పన్ను లేని వ్యవసాయ రాబడులు.
- సొమ్ము అవసరమైనపుడు అభివృద్ధిచెందిన ధరలతో అమ్మేఅవకాశము మరియు బదిలీ సౌకర్యము.
- అన్ని ప్లాట్లుకు 30' రోడ్డు సౌకర్యము

SYMBOL OF TRUST & GROWTH

**Srichakra Agrofarms & Finvest (P) ltd.**

H.o. II floor, Ratnaveni Complex, Dwarakanagar First Lane, Visakhapatnam - 530 016, A.P., India. Ph : 595249, 556703

*Associate of* SRI CHAKRA FINANCIAL SERVICES

KADAMBARI / (0891) 543170